# ఆపద్ధర్మం...హా!!

భూపాల్

హైదరాబాద్‌లో వుండే మణిపాల్‌కి ఇబ్రహీంపటన్ దాటాక పది కిలో మీటర్ల అవతల ఉన్న ఒక ఊళ్లో ఏదో పనుండింది. పని చూసుకొని తిరిగి వస్తున్నాడు. తన మోటార్ బైక్‌తో తనొక్కడే. ఇబ్రహీం పటన్ దాటాక నల్లకంచె అనే ప్రభుత్వ భూముల గుండా వున్న రోడ్డు మలుపులో అతనికి ఓ స్కూటర్, ఇద్దరు యువకులు మలుపు తిరు గుతూ గుంతలో పడిపోయినట్టు కనిపించారు.

పక్కనే మరో యువకుడు బాధపడుతూ ఓ చిన్న గుండు మీద కూర్చుని వున్నాడు. ఆ దృశ్యం చూడగానే తెలిసింది మణిపాల్‌కి వాళ్లు ముగ్గురూ ఆ ఒక్క స్కూటర్ మీదే వచ్చి వుంటారని, రోడ్డు టర్నింగ్‌లో ఆ స్కూటర్ అదుపు తప్పి పడిపోయిందని బాగా గాయాలైవుంటాయనీ. చుట్టు పట్ల ఎవరూ లేరు. గుండు మీద బాధపడుతూ కూర్చున్న వ్యక్తి దిక్కులు చూస్తున్నాడు కంటతడితో. గుంతలో పడున్న ఇద్దరిలో ఒకరికి బాగా గాయాలై ఒంటి మీద స్పృహ లేదు. మరొక వ్యక్తి మోకాళ్లకూ, మోచేతులకూ దెబ్బలు తాకి రక్తం కారుతున్నా లేచే ప్రయత్నం చేస్తున్నాడు. మణిపాల్ తన మోటార్ బైక్‌ను ఆపి గుంతలో పడివున్న వ్యక్తిని లేపి రోడ్డున కూర్చోపెట్టాడు. అతను బాగా ఏడుస్తున్నాడు. అసలే ఒంటి మీద ధ్యాసలేని వ్యక్తిని కదిపి చూస్తే కదలిక లేదు. రక్తం మరకలు అక్కడక్కడ గుడ్డలకి కనిపిస్తున్నాయి. కాలు, చెయ్యి విరిగిన చూచనలు లేవు. స్పృహ లేకుండా పడివున్నాడు. మణిపాల్‌కి ఇప్పుడేం చేయాలో తోచలేదు. చీకటి పడుతున్న సమయం జన సంచారమే లేదు. అటుగా బస్సులు కూడా రావు. రోజుకి ఒక్క ఆర్.టి. సి. బస్. అదీ మధ్యాహ్నం మినహా రాదు. వాళ్ళ ముగ్గురినీ అలా వదిలేసి వెళ్లిపోతే మానవత్వ లక్షణం కాదు. కనీస మానవధర్మం కాదు. పౌరుడిగా తన బాధ్యతను విస్మరించినట్టే!! మరి ఏం చేయాలీ! ఎలాగైనా వీళ్లను దగ్గర్లో వున్న ఇబ్రహీంపటన్ **టౌన్‌కి తీసికెళ్లి** హాస్పటల్లో చేర్చాలి. మరి ఎలా! గుంతలో **పడిపోయిన** స్కూటర్ నడిచే కండిషన్‌లో ఉందా! అప్పుడే **వెళ్లి అతికష్టం**మ్మీద స్కూటర్‌ని రోడ్డుమీదకి తెచ్చి గమనిస్తే స్కూటర్ హెడ్‌లైట్ పగిలిపోయింది. ఫరవాలేదు. స్టార్ట్‌చేసి చూస్తే ఒక్కే ఒక కిక్కుతో స్టార్ట్ అయ్యింది. వెళ్లవచ్చు అనుకున్నాడు. గుండు మీద కూర్చున్న వ్యక్తి ఎంతకూ మాట్లాడడు. ఏం చేయడూ. సహాయానికి వచ్చినట్టే వచ్చి దిక్కులు చూస్తాడేకానీ, చేయి అందించడు. వణికిపోతున్నాడు. అసలు మాటలు రావా అన్న అనుమానంతో 'నీపేరు? ఏ ఊరు?' అని అడిగాడు మణిపాల్.



"శంకర్. మైలారం" అన్నాడు అతను.

"సరే! ఎలా పడ్డారు?"

శంకర్ ఏడుస్తున్నాడు జవాబు చెప్పడం లేదు.

"ఏడ్వకయ్యా? నాయనా! ముందు వీళ్లని హాస్పటల్‌కు తీసికెళ్ళాలి. అతని పేరేమిటి?"

"చారి!"

"చూడు చారి! నీకేం కాలేదు. నువ్వు ఒ.కె. అదిగో అతను పూర్తిగా ధ్యాన లేకుండా పడిపోయాడు. మీరు వెంటనే హాస్పిటల్‌కెళ్లకుంటే ప్రమాదం. నీకు స్కూటర్ నడిపించడం వచ్చా?" అడిగాడు మణిపాల్.

"వచ్చునని" అని తలూపాడు

"మీరు ముగ్గురూ తాగి స్కూటర్ నడిపించి పడిపోయారు. ఇంకా ఆ మనిషి ఒంటి మీద ధ్యాసలేకుండా అలా పడివున్నాడు. అతన్ని జాగ్రత్త లేపుకొచ్చి స్కూటర్ మీద కూర్చోపెట్టుకొని తీసికెళదాం. సరేనా శంకర్?"

శంకర్ "మీ దయసార్" అని చేతులు జోడించాడు.

పడిపోయివున్న వ్యక్తి దగ్గరికి వెళ్లినాక మణిపాల్‌కి అనుమానమొచ్చింది. ఇంతకీ ఇతను బతికే ఉన్నాడా అని. చూస్తే సన్నని మూలుగు, శ్వాస చిన్నగా ఆడుతున్న తీరు బోధపడింది. ఫరవాలేదు. ఆలస్యం చేయకూడదని వెంటనే తనతో ఆ ఇద్దర్ని తీసుకొని ఆ పడున్న వ్యక్తిని లేపు కొని, మణిపాల్ స్కూటర్ నడిపించేట్టు, మధ్యలో ఆ స్పృహ తప్పిన వాడిని కూర్చోపెట్టు కొని శంకర్‌ని గట్టిగా పట్టుకొని కూర్చోవాలని చెప్పి, చారికి తన మోటార్ బైక్‌ని ఇచ్చి ఎలాగైతేనే అతికష్టంతో అతి జాగ్రత్తగా వీలైనంత తొందరగా ఆ ముగ్గుర్నీ హాస్పిటల్ చేర్చాడు మణిపాల్. తీరా అక్కడికి చేరాక డాక్టర్ పరీక్షలో తేలింది. ఆ మూడోవాడు దార్లోనే ఊపిరి వదిలేశాడని. అంతే. చారీ, శంకర్ లేరస్తులైనా, పోలీ సుస్టేషన్‌లో ఉన్నా, మణిపాల్ మాత్రం మానసిక వ్యథకు లోనుకాక తప్పలేదు. "చనిపోయిన వ్యక్తి కృష్ణమాచారికి నీకూ ఎంతకాలం నుండి స్నేహం? మీరు నలుగురు కలిసి గదా తాగి వస్తున్నారు? ముగ్గురు కలిసే వాన్ని చంపారు గదా?

ఒకవేళ నీవు వాళ్లలో ఒకడివి కాకుంటే ఆ సమయంలో అటుగా ఎందుకెళ్లావ్? ఎటు నుండి వస్తున్నావ్? ఎవ్వరి దగ్గరి కెళ్లావ్? ఏం పని! ఆరోజే ఎందుకెళ్లావ్! నీవేం చేస్తావ్? ఎక్కడుంటావ్? వీళ్లు నీకెంతకాలంగా పరిచయం? పరిచయం లేందే ఎందుకు సహాయం చేస్తాననుకున్నావ్? నీవు వాళ్లను చూసినప్పుడు ఎవడు ఎక్కడున్నాడు? ఎవడు ఎక్కువగా తాగి ఉన్నాడు? వాళ్లేమన్నారు? వాళ్ళని నీవు ఎంత దూరంలో నుండి చూశావ్? ఎలా కనిపించారు?వాళ్ళు తాగి వున్నట్లు ఎట్లా గుర్తు పట్టావ్? ఇంతకూ నువ్వెవరు?" అన్నీ పోలీసు ప్రశ్నలు. మణిపాల్ పిచ్చివాడిలా చూస్తూ ఇక తనకు దిక్కెవరనీ, తను ఈ గండం నుండి బయటపడేదెలాగనీ ఆలోచిస్తూ వాళ్లు అడిగే ప్రశ్నలకు జవాబులు చెపుతూనే ఉన్నాడు.

1

## నా రాధకు...



**రాధా! ఇదే నా తొలిపూజ**
**నీకు హృదయాంజలి ఘటిస్తూ-**
** *** **

**నిన్ను చూసిన తొలిరోజే**
**నేననుకున్న**
**నింగిలోని ఓ తార నేలపై**
**రాలిందని-**
** *** **

**నాపై చిన్న చినుకై రాలావు**
**రాధ, ఆ పై వరదై పొంగావు-**
** *** **

**నా గుండెలో ఏవోవో**
**గుసగుసలు**
**అవి నీ ఊహల**
**ప్రతిధ్వనులేమోనే-**
** *** **

**రాధా! నీకోసం ఏది**
**పణంగా పెట్టను?**
**ఈ దేహమా! నా ప్రాణమా!**
**ఏది చెప్పు!...**
** *** **

**ఈ దిగంతాల కావల ఏదో**
**చిన్న మసక**
**అంతవరకూ నీవే**
**ఆ మసక కూడ నీ వెలుగు**
**నీడేనేమో రాధ-**

**- చల్లా రామక్రిష్ణారెడ్డి**

